1981 జూన్‌లో ఎన్నికలు జరుగబోవుచున్న, 1981 జనసంఖ్యనాధారంగా పంచాయితీల పభ్యుల సంఖ్యను నిర్ణయించవలసి ఉంది. ఆ విధంగా పంచాయితీలలో పభ్యుల సంఖ్య పెరగే అవకాశాలున్నాయి. కాని ప్రభుత్వము 1971 జన సంఖ్య నాధారంగా పంచాయితీల పభ్యుల సంఖ్యను నిర్ణయించుకున్నారు. ఇది శాస్త్రీయం కాదు, చట్టం కూడా అనుకూలించక పోవచ్చును. కావున యీ సమస్య కోర్టు ముందుకు వెళ్లే అవకాశం ఉంది.

ఒక పంచాయితీ సమితి పరిధిలో 14 కాతం పంచాయితీలలో షెడ్యూలు కులాల అభ్యర్థులు పర్సంటేజ్‌లో పోటీ చేయటానికి అవకాశం కల్పించవలసి ఉంది. ఈ పంచాయితీలను ఎన్నిక చేయడములో కూడా ఉత్సవం కాగల సమస్యలను ప్రభుత్వం పరిశీలించినట్లు లేదు. 1971 జనసంఖ్యనాధారముగా ఒకపంచాయితీ పరిధుల్లలో హెచ్చుకాతం పరిజనులుండవచ్చును. కాని 1981 జనసంఖ్యనాధారముగా అపంచాయితీలో పరిజన సంఖ్య అంతకంటే తక్కువకాతం ఉండవచ్చును. 1971 జనసంఖ్యనాధారముగా ఆ పంచాయితిని పరిజన వర్సంటేజ్ కొరకు కేటాయించటం పరికావచ్చును కాని 1981 జనసంఖ్యనాధారముగా అది సరి కాదు. కాబట్టి యీ సమస్యనుకూడా కోర్టులో నిరూపణ చేయుటకు అవకాశం ఏర్పడుచున్నది.

ప్రస్తుతం అమలులో ఉన్న చట్టము ప్రకారము ఏ పంచాయితీలో షెడ్యూలుకులానికి పగానికి మించని సీట్లను మాత్రమే షెడ్యూల్డు కులాలకు, స్త్రీలకు కేటాయించవలసి ఉంది. కాని ఒక పంచాయితీలో ఉన్న జన సంఖ్య 50 కాతం, లేదా అందుకు సమీపమైన కాతంలో షెడ్యూల్డు కులాలున్నయెడల, మొత్తం సీట్లలో మరిన సీట్లు షెడ్యూల్డు కులాలకు కేటాయించాలని చట్టం చెప్పుతూ ఉంది అప్పుడు మొత్తం జనసంఖ్యలో సాధారణంగా 50 కాతంగా ఉండే మహిళలకు సీటు కేటాయించడము సాధ్యం కాదు. ఆ విధంగా మహిళలకు ఆ పంచాయితీలో స్థానం లేకుండగా పోయే ప్రమాదము ఉంది. పంచాయితీలు నిర్మాణమైన కాలంనుండి మహిళలకు పంచాయితీలలో ఏదోస్థానంలో స్థానం ఉంటూ ఉంది. ఇప్పుడా అవకాశం కారి పోతూ ఉంది.

శాస్త్రీయంగా ప్రకటితమైన 1981 జన సంఖ్యనాధారముగా ప్రభుత్వం ముందుకు పోగవానికి అవకాశం లేదు. నికరమైన 1981 జనసంఖ్య ప్రకటితము కావటానికి మరొక నాలుగైదు మాసాలు పట్టవచ్చును. ఈ విషయం ప్రభుత్వానికి తెలియనిది కాదు.

మన జన సంఖ్యలో ప్రభుత్వం ప్రకటించిన జాతిగా ప్రకారము వెనుకబడిన తరగతుల సంఖ్య చాలా అధికంగానే ఉంది. ఈతరగతుల ప్రజలు దాదాపు సాంఘికంగా వెనుకబడి ఉన్న కారణమున వీరి విధాలా ముందుకొచ్చిన మిగిలిన ప్రజలతో పోటీ పడి, స్థానాలు గెలుచుకోవడం అసాధ్యము. అందువల్లనే కాశ్మీరులోని పంచాయితీరాజ్ సంస్థలలో వెనుకబడిన తరగతులకు వెనుకబడినతరగతులకు తగు ప్రాతినిధ్యం కల్పించడం న్యాయము.

అందరికీ అవసరమైన బట్టలతోనే వృత్తి సాగించుకోవటానికి ప్రతి గ్రామములోను ఒక చెరువును కేటాయించి, చేపలు పట్టుకొనే అవకాశాన్ని కూడా రజకులకు కల్పించాలని పూజ్యులు ప్రకాశంగారు ఆంధ్ర ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు చేసారు. కాని యీ ఉత్తరువులను చిత్త శుద్ధితో అమలు జరిపేవారుడు లేడు.

కుమ్మర వృత్తి సాగించే కుమ్మరులు వారి వృత్తికి కావలసిన మట్టిని తెచ్చుకోవటానికి, అందుకువసివచ్చే ప్రదేశాన్ని వారికి కేటాయించాలని పెద్దలు త్రి కల్నల్గారి చంద్రమౌళిగారు హోరు తీసికొని ఉత్తరువులు చేశారు. ఆ ఉత్తరువులను అమలు జరుపుటకు పూనుకొన్న పంచాయితీరాజ్‌సంస్థలు అరుదుగా ఉన్నాయి.

గ్రామాలలో పశుసమైపోషణ వరిశ్రమలను, పాలి పాలని ఆదాయముతో సాగించుకొనక తప్పని యీ వెనుకబడిన తరగతుల ప్రజలకు అండదండలు లేకుండా పోతున్నాయి. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గల పంచాయితీరాజ్ సంస్థలు అన్ని తరగతుల ప్రజలకు ప్రాతినిధ్యం వహించేవిగా ఉండాలి. అందుకు ప్రభుత్వం పూనుకోగలదని ఆశిస్తున్నాము.

—ప్రగడ కోటయ్య

రాజకీయ పార్టీలకు ప్రవర్తన నియమావళి

రాజకీయ పార్టీలకు ప్రవర్తన నియమావళిని గురించి చర్చించేందుకు వివిధ పార్టీల నమూనాలను తాము త్వరలో యేర్పాటు చేయబోతున్నట్లు దక్షిణాంగ మంత్రి శ్రీ జైల సింగి ప్రకటించారు. వివిధ పార్టీల వారి మధ్య సుహృద్భావాన్ని పెంపొందించడానికి సంబంధించిన విషయాలను పరిశీలించడానికి జాతీయ సమైక్యతా మండలి ఏర్పాటు చేసిన సంఘం తొలి సమావేశం అనంతరం కేంద్ర మంత్రి పై విషయం తెలిపారు. రాజకీయ పార్టీల ప్రవర్తన నియమావళి గురించి అప్పుడప్పుడు ఒక్కొక్క వార్త వెలువడుతూ ఉండడమే తప్ప ఈ నియమావళిని రూపొందించడానికి జరుగుతున్న కృషి వివరాలు తెలియడంలేదు. దీనిని గురించి ఏ పార్టీ వారూ ఆందోళన పెట్టించుకోవడం లేదని అనుకోవలసి వస్తోంది. ప్రజాస్వామ్యంలో ప్రజలపై రాజకీయ పార్టీల ప్రభావం ఎంతగానో ఉంటుంది. ప్రజల శ్రేయస్సుకన్నా స్వప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పార్టీలు వ్యవహరిస్తున్న సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. ఇటీవలి కాలంలో ఈ పరిస్థితి మరీ యెక్కువగా కనిపిస్తోంది. ఇందువల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇటువంటి వర్యలవల్ల ఆ పార్టీలకు తాత్కాలిక ప్రయోజనం కలిగినప్పటికీ, దేశానికి తీవ్రమయిన నష్టం కలుగుతుంది. అందుచేత పార్టీలు సంకుచిత భావాలతో వ్యవహరించకుండా, సిద్ధాంత ప్రాతిపదికగా పోరాటం జరపాలి. మన దేశంలో ఎన్నికలసమయంలో వచ్చే పార్టీల ఎన్నికల ప్రణాళికలు ఎన్నికలు పూర్తయిన తర్వాత ఎక్కడా కనిపించవు. ఎవరూ వాటిని గురించి పట్టించుకోరు. పరస్పరం విమర్శించుకోవడమే అధికార, ప్రతిపక్షాల కర్తవ్యంగా కనిపిస్తుంది. మన దేశ స్వాతంత్ర్య పునాదులు యింకా గట్టిపడలేదు; అన్ని రంగాలలోను సాధించవలసినవి ఎన్నో ఉన్నాయి. వీటిని ప్రజల సహాయసహకారాలతోగాని సాధించలేము ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించనిదే, రాజకీయ స్వాతంత్ర్యం వల్ల ప్రయోజనంలేదు. ఇటువంటి పరిస్థితులలో ధరలు, మత కలహాలు, అత్యాచారాలు మొదలయినవాటిని జాతీయ సమస్యలుగా రాజకీయ పార్టీలు గుర్తించి, వీటిని అరికట్టడానికి పూనుకోవాలి కొన్ని సందర్భాలలో మతకలహాలను ప్రేరేపిస్తున్నాయన్న అరోపణ కొన్ని పార్టీలపై అయినా రావడం దురదృష్టం. అసలు చెప్పవలసివస్తే రాజకీయ పార్టీలు స్వయంగానే ప్రమాణికతతో వ్యవహరించాలి; వాటికి నియమావళిని రూపొందించడమూ కష్టమే. ఉద్యోగులకు నిబంధనల మాదిరిగా రాజకీయ పార్టీలకు నియమావళిని రూపొందించినా, వాటికి ఆ పార్టీలు కట్టుబడి ఉన్నాయా, లేదా అన్నది వివాదాంశం అయ్యే ప్రమాదం ఉంది. ఏ పార్టీకి ఆ పార్టీ ప్రమాణికతతోనూ, సంయమనంతోను వ్యవహరించాలి. వివిధ సమస్యలపై ఆత్మ పరిశీలన చేసికొనడం చాలా ముఖ్యం. కుల, మత కలహాలను ప్రేరేపించరాదనే ప్రభుత్వం చెపుతూ ఉన్నప్పటికీ, పోలీసు శాఖ వారు విడిదల చేసే వార్తలలో కులాల ప్రసక్తి ఉండడం విచారకరం. ప్రవర్తన నియమావళిని రూపొందించినా, దానికి పార్టీలు కట్టుబడి ఉంటాయా అనేది కూడా ప్రశ్నగానే ఉంటుంది. దేశ భవిష్యతును దృష్టిలో పెట్టుకొని చిత్తశుద్ధితో రాజకీయ పార్టీలు వ్యవహరిస్తే, ప్రవర్తన నియమావళి అవసరమే ఉండదు.

తెలుగు సంస్థ రద్దుకు విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 26: తెలుగువారి సభల ప్రసంగానికి బాధ్యులైన ముఖ్యమంత్రి, హోమ్ మంత్రి, తెలుగు సంస్థ అధ్యక్షుడు ఇతరులధికారులు రాజీనామా చేయాలని రాష్ట్ర యువలోక్‌దల్ నాయకులు కోరారు. పార్టీ అధ్యక్షుడు శ్రీ వై. శివాజి, ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. రత్నప్రసాద్, ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సుబ్బారావు, సంయుక్త కార్యదర్శి శ్రీ కె. యుగంధర్ రెడ్డి ఒక ప్రకటన చేస్తూ అంతర్జాతీయ తెలుగు సంస్థను రద్దు చేయాలనీ, దాని విధులను విద్య, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వ శాఖకు బదలాయించాలని సూచించారు.

లోకేష్ శాసన మండలి సభ్యుడు శ్రీ ఎం. సూర్యనారాయణ మాదిరిగా తక్కిన ప్రతిపక్ష సభ్యులు కూడా సభలకు వెళ్లకుండా ఉంటే బాగుండునని వారు పేర్కొన్నారు. మొదటి మహాసభ జరిగిన ఆరేళ్లకు రెండవ సభలు జరిగినప్పటికీ, అవి ప్రక్క మన్రా సాగేందుకు తగిన చర్యలు తీసుకోవలసి పోయారని తెలుగు ప్రజలకు స్వంత రాష్ట్ర రాజధానిలోనే తగిన చదువు, ఉద్యోగావకాశాలు లేనప్పుడు, ఆరునూరాల పరిణామంలో ఏర్పడగలదని చూచుకోండి.

వృశ్చికం : లబ్ధిగలదు. పాత బాకీలు వసూలు కాగలవు. ప్రయత్నించండి. బంధువులతో మిత్రులతో మిమ్మల్ని కలిసికోగలరు. ఒకవేళ ప్రయాణం కూడా సమకూడవచ్చు.

ధనుస్సు : అయిన వారితోనో, అప్తులతోనో, మిత్రవర్గంతోనో కీచులాటకు దిగవలసిన దినం. సహనంతో సంచరించటం ఎంతైనా మేలని గ్రహించండి.

మకరం : ఆటపాటల్లో అనుభవమున్నవారికి, కళాసాహిత్యరంగాలలో చేయితిరిగిన వారికి సదవకాశాలు లభించగలవు. మంచి చెడులను గుర్తించి మెలగవలసిన దినం.

కుంభం : గ్రహించండి. ఉత్తమ ఫలితాయకమైన దినం. అన్నిరంగాలలో సదవకాశాలుండగలవు. గౌరవార్హమైన పదవిలభించవచ్చును.

మీనం : పుణ్య కార్యాలు నెరవేరుతవి. కళారంగంలో మీ శ్రమకు తగిన ఫలం అందుకుంటుంది. వ్యాపార నిమిత్తం కొందరు ప్రయాణం చేయనున్నారు. పరపతి పెరిగే దినమని గ్రహించండి.

విద్వాన్ కోటుసత్యరంగయ్యశాస్త్రి

అదనపు అప్పులకు ఇంక్రిమెంట్లు

ఆర్యా, మన రాష్ట్ర ప్రభుత్వము పాఠశాలలలో పని చేయు ఉపాధ్యాయులకు వారి అదనపు అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు ఇచ్చి ప్రోత్సహించుచున్నది. కాని 1978 సం.రం తరువాత పొందిన గ్రేడ్ 2 భాషా పండితులు అదనపు అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు అనుమతించక వారియందు ఉదాసీనవైఖరి ప్రదర్శించుచున్నది. అని కేడర్ల ఉపాధ్యాయులకు కల ఈ సౌకర్యము, గ్రేడ్1 భాషా పండితులకు కావలసిన అన్ని అర్హతలు ఉండి ఎన్నో సంవత్సరములనుండి ప్రమోషను లేక గ్రేడ్ 2 పండితులుగా పని చేయుచున్న వారికి అన్ని కేడర్లకు ఇచ్చిన అదనపు అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్లు సౌకర్యము లేకుండ చేయుట అన్యాయము. కావున ప్రభుత్వము పూర్వమువలె "ఏం. ఏ అర్హతగల గ్రేడ్ 2 భాషా పండితులకు (2) రెండు అదనపు ఇంక్రిమెంట్లు ఇచ్చు

దినఫలం

26-4-81 ఆదివారం
శక సం. 1903 — వైశాఖం—6

మేషం : విశ్రాంతికి ఆకరమైనదిన మైనగాని, కార్యభారం అధికం వ్యాపార విషయంలో యింకా శ్రమించవలసినకారణమే. రాజయోగం కొందరకు అన కపాలంగలదు.

వృషభం : ముఖ్యరంగాలలో అనుకున్నట్లు మేలు సంభవం. రాజకీయంగా కొందరకు, క్రీడారంగంవారంగా కొందరకు అనుకూలత గలదినం.

మిథునం : ప్రయత్నించండి. కొన్ని ముఖ్య కార్యాలలో అనుకూలత చేకూరగలదు. గృహ సంబంధమైన యిబ్బందులు తొలగే అవకాశం గల దినం. గమనించండి.

కర్కాటకం : రాజకీయంగా, వ్యవహారికంగా, సాంఘికంగా, అనుకూలత చేకూరగల దినం. కళాసాహిత్యరంగాలలో సదవకాశాలు లభించవచ్చును.

సింహం : మేలైన దినం. వర్తిలో వ్యాపార నిమిత్తం ప్రయాణం చేసి క్రయ విక్రయాలలో అనుకూలత సాధించనున్నారు. గ్రహించండి.

కన్య : గృహ వస్త్రరణ కార్యక్రమం చేపట్టనున్నారు. సాహిత్య రంగంకి అవకాశం లభించనున్నవి. మంచి చేసుకలలో పాల్గొని, కార్యసాధన గావించుకోండి.

తుల : మీకార్యసాధనకు మీరే కర్తలు, శ్రమించి లబ్ధిని పొందండి. లాభ సమాపర్జనకు సదవకాశాలు లభించనున్నవి. లోపాలు లోపం ఏర్పడగలదు. చూచుకోండి.

వృశ్చికం : లబ్ధిగలదు. పాత బాకీలు వసూలు కాగలవు. ప్రయత్నించండి. బంధువులతో మిత్రులతో మిమ్మల్ని కలిసికోగలరు. ఒకవేళ ప్రయాణం కూడా సమకూడవచ్చు.

ధనుస్సు : అయిన వారితోనో, అప్తులతోనో, మిత్రవర్గంతోనో కీచులాటకు దిగవలసిన దినం. సహనంతో సంచరించటం ఎంతైనా మేలని గ్రహించండి.

మకరం : ఆటపాటల్లో అనుభవమున్నవారికి, కళాసాహిత్యరంగాలలో చేయితిరిగిన వారికి సదవకాశాలు లభించగలవు. మంచి చెడులను గుర్తించి మెలగవలసిన దినం.

కుంభం : గ్రహించండి. ఉత్తమ ఫలితాయకమైన దినం. అన్నిరంగాలలో సదవకాశాలుండగలవు. గౌరవార్హమైన పదవిలభించవచ్చును.

మీనం : పుణ్య కార్యాలు నెరవేరుతవి. కళారంగంలో మీ శ్రమకు తగిన ఫలం అందుకుంటుంది. వ్యాపార నిమిత్తం కొందరు ప్రయాణం చేయనున్నారు. పరపతి పెరిగే దినమని గ్రహించండి.

రేఖలు

ఉత్సర్వులిచ్చి గ్రేడ్ 2 భాషా పండితులకు న్యాయము చేయుకోరుచున్నాను.

డి. వి. ఆర్. దీక్షితులు, తెలుగు పండితుడు, జి. ఏ. ఉన్నత పాఠశాల, అమలాపురం.

రక్షిత మంచినీటి పథకం

ఆర్యా, గుంటూరు జిల్లా పొన్నూరు తాలూకా బ్రాహ్మణ కోడూరు గ్రామములో సుమారు 10 వేల మంది జనాభా కలిగి యున్నారు. 1977వ సంవత్సరములో వచ్చిన తుఫాను తరువాత గ్రామములోని బావులన్నియు ఉప్పు నీరుగా మారి ప్రజలు త్రాగుటకు నీరులేకుండా పోయినది. తరువాత మరక్షిత మంచి నీటి పథకము అమలు జరుపుటకుగాను ప్రభుత్వమువారు నాల్గు లక్షల రూపాయలు మంజూరు చేసి పర్చే జరిపించినారు. ఆ స్థలము ఉచితముగా ఇచ్చుటకు స్థలము గలవారు ఒప్పుకొనినారు. ఇంతకీ ఈ మంచినీటి పథకము అమలు జరుపలేదు. ప్రజలు మంచి నీటికి కటకటలాడుచున్నారు. కావున ప్రభుత్వమువారు సత్వర చర్యలు తీసుకొని మంచినీటి స్కీము వెంటనే అమలు చేయవలసినదిగా కోరుచున్నాము.

ఎస్. రామకృష్ణమాచార్యులు, బ్రాహ్మణ కోడూరు (గుంటూరు).

చట్టాన్ని సవరించాలి

ఆర్యా, ఆర్. ఎం. పి. వైద్యులు వ్రాసిన ప్రిస్క్రిప్షన్‌కు మందు త్రివ్రాదని కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల్లోఅమలు జరుగుచున్నట్లు వార్తా పత్రికలలో చూచి చాల నిరుత్సాహము పడినాము. 1945 సం.ము నాటి ఆకస్మికంగా రాష్ట్ర వ్యాప్తి చేయుట చాల శోచనీయముగా ఉన్నది. 1947 సం.ములోనికు స్వాతంత్ర్యము వచ్చిన దర్మిలా కేంద్ర ప్రభుత్వము ఎన్నో కొత్త చట్టాలు, కొన్ని సవరణ చట్టాలు తయారు చేసియున్నారు. చట్టాలు తయారు చేయాలంటే ఒక్క కేంద్ర ప్రభుత్వమునకే అధికారంగలదు. రాష్ట్ర ప్రభుత్వాలకు యీ అధికారంలేదు. నేటి కాలంలో న్యాయం అడివి చేరితే అన్యాయం వూరు చేరినట్లు నీతిగా, నిజాయితీగా బ్రతికే మంచివారికి కాలమేలేదు. నిజం చెప్పనించే యీ రోజుల్లో ఏదినో, ఏది నిక్కమైనో, ఎవడు నీతిపరుడో ఎవడు దుర్మార్గుడో, కళ్లు తెరచి చూడలేకున్నారు మన ప్రజానాయకులు. నిజంగా "దేశసేవ"కు కాబల్సింది క్వాలిఫికేషనా ? లేక త్యాగబుద్ధో గోచరం కావడంలేదు.

డాక్టరు కొత్తపల్లి పాండురంగారావు, మేడికొండూరు (గుంటూరు) 522438

పెన్ షన్

ఆర్యా, 1978 మార్చి తరువాత రిటైరైన స్వాధిక సంస్థలలోని ఉపాధ్యాయులకు, ఇతర ఉద్యోగులకు సేటికీ ప్రభుత్వం జారీ చేసిన 1980 కొత్త పెన్షన్ ఉత్సర్వులను విస్తరింప చేయకపోవడం వల్ల పాత పెన్షన్ రేట్లనే ఇప్పుడు ఎ. జి. అమలు జరుపుతున్నారు. ఇందువల్ల వీరందరికు పెన న్‌లోనూ, గ్రాట్యూటీలోనూ చాలా తక్కువ మొత్తాలు మంజూరు అయ్యే దురదృష్టకర పరిస్థితి నిర్మించింది ఇది ఎంతటో శోచనీయం. కనుక ప్రభుత్వం వెంటనే కొత్త పెన్షన్ నిబంధనలను అమలు జరిపే వ్యాయం చేకూర్చాలని కోరుచున్నాను.

ఎస్. వీరేశలింగం, పర్కుపీఠి, పాయకరావుపేట, (విశాఖ).

పన్నుల బెడిద

ఆర్యా, ఇప్పటికీ ఏక్కువగా ఉన్న పన్నులను కాకినాడ మునిసిపాలిటీవారు ఇటీవల రెట్టింపు చేయుట ఇళ్ల యజమానులకు పుండు మీద కారం చల్లినట్లు అయింది. మునిసిపాలిటీవారు భాళీ స్థలం మీదకూడా విపరీతంగా పన్ను పెంచేసారు. అధిక ధరలతో సతమవుతున్న పన్ను చెల్లింపుదార్లకు ఈ పన్నులు తలకు మించి అయారు అయింది.

తిరువూరి గంగరాజు, మెహరునగరు, కాకినాడ—3.

ముగ్గు మండిమీదుగా

ఆర్యా, మా వూరువుండ గ్రామములో బస్సులు ఈ క్రింది విధముగా తిరుగుచున్నాయి.

1. రాజమండ్రి నుండి కాకినాడ వరకూ వుండ.
2. రాజమండ్రి నుండి పామర్రు వరకూ వుండ.
3. రాజమండ్రి నుండి కోరుమిల్లి, వరకూ వుండ.
4. రాజమండ్రి నుండి పండుపేట వరకూ వుండ.
5. డుండ్వేరపురం నుండి పురవుండ వరకూ కడపటం.

పైన తెలిపినవి కాక రాజమండ్రి నుండి దంగేరు వెళ్లడానికి 1 లేక 2 పర్యాయములు మాత్రమే దంగేరు బస్సు వుండ మీదుగా వస్తుంది. మిగిలిన పర్యాయములలో మా ప్రక్క గ్రామం నుండి వెళ్లిపోతుంది. ఈ రెండు పర్యాయములలో బస్సుకి వెళ్లలేక పోతే మా వూరికి 3 కిలో మీటర్లదూరంలో గల దువ్వలవెళ్లవలసివచ్చుచున్నది. ఈ రెండు పర్యాయములు కాకవిగిలిన పర్యాయములు కూడా వుండ మీదుగా వేస్తారని కోరుచున్నాను.

గోదావరి శ్రీమన్నారాయణ మూర్తి, కేర్ గోదావరి వెంకటరత్నం, వుండ, రాజమండ్రి తాలూకా [ఎం.గో]

పి. జ్ఞాపన

ఆర్యా, మారుమూల కుగ్రామ మహా జంలో ఎన్నో అవకతవకలు చోటు చేసుకుంటున్న సంగతి అందరికీ విదితమే. అవసరమైన మార్గాన్నుండి ఉన్నతమైన మార్గానికి మారవలసి వచ్చినప్పుడు కొన్ని చిక్కులు ఏర్పడటం సహజమే. అటువంటివాటిలో పనిషి పురిగా మార్పు చేసే [మంచిగా కా, చెడుగా కాని] తప్పని కలిగియున్నవి టిలోనిసిరాచెప్పుచున్నారు.

ప్రస్తుతము ప్రదర్శింపబడుతున్న మన సినిమాలలో చెడు శాతం బాగా పెరిగిందని చెప్పవచ్చు. కొని చిత్రాలు వానిలో కొన్ని సన్నివేశాలు పిల్లల మన్నితమైన మనసును, విశాలమైన దృష్టిని, మంచి ఆలోచనా శక్తిని గాయపరచేవిగా ఉంటున్నాయి. త్రవ తిప్పించే ప్రభావాన్ని కలిగి ఉంటున్నాయి. దీని అర్థం, మన సినిమాలలో మంచి అసలు కానదేనికాదు. దాని శాతం బహు తక్కువగా ఉంటోంది. కాని, ఒక మాటలో చెప్పాలంటే చెడు అనునది సాధారణంగా మంచికన్న త్వరగా [కొందరని] ఆకర్షిస్తుంది. ఇక ఈ విషయమై ప్రభుత్వం ఎటువంటి శ్రద్ధ వహిస్తున్నదనే విషయానికి వస్తే శీతకన్ను వేసిందనే చెప్పాలి. మనకు సెన్సార్‌బోర్డులా ఉంది కదా మరి అది ఇటువంటి అసభ్యకరమైన చిత్రాలను ప్రదర్శించడానికి ఎందుకు అంగీకరిస్తున్నట్టు? ప్రభుత్వం ఎందుకు అంత శ్రద్ధ వహించదు? సమాజంలోమంచి [తత్వమైన] మార్పు కనబడాలంటే వాటికిగల ప్రచార సాధనాలలోనే సినిమా కూడా ఒకటి కదా!

ఎం. సుబ్బారావు, కాళ్లకూరి వారి వీధి, శ్రీరాంపురం, భీమవరం [ప.గో.].

పునరాలోచన వద్దా ?

ఆర్యా, 9—2—81 నాటి శ్రీ సామ్యూల్ లేఖలో ఎత్తైన విమర్శలేదు బైబిల్‌లో ఉన్నమోషి కాలంనాటి శాసనాలు చూపడంలేదనుకుంటాను అని అన్నారు. అప్పుడు ఆ మోషి కాలంనాటి బైబిల్‌ను చదవటం అనుకుంటాను కాదా? క్రైస్తవులుకూడా ముస్లిములవలె విగ్రహారాధకులు కారు' అని అన్నారు. కాని పోప్ దగ్గర ఏమి డిప్రెషిదిరకు మోకాళ్లవరకు వెళ్లాడే సిలువలు లేవివా అన్నారు? అసిలువల మీద ఏ బొమ్మా [విగ్రహం] లేదా? శ్రీ సామ్యూల్, గుణదలలో ఉన్న సిలువేత్తి మేరి విగ్రహానికి చేసే ఆరాధనకు ఏ పేరు సెలవిస్తారో కాస్త చెబుతారా? మోషి అన్ని విగ్రహాలను ధ్వంసం చెయ్యమని క్రైస్తవులకు ఎలా యిచ్చాడు కదా! ఆ పని చెయ్యరాదా మరి? హిందువులు విగ్రహ రూపంలో దేవుడిని మాత్రమే ఆరాధిస్తున్నారని తెలుసుకోలేరు మీరూ అప్పా? క్రీస్తు డబ్బుపెట్టుకుని పూజేగదా వున్నాడా? ఇంత వరకు జరిగిన నూతన మార్పులకు కారణం మన దేశంయొక్క బీదరికమే కాని విగ్రహారాధన కాదు. సిలోన్ రేడియోలో మత విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలకు డబ్బు కాదా మూలం? మత విద్వేషం" అనే మాటంటు కాస్త మీరూ ఆలోచించుకోరాదా?

ఎం. లోకనాథం, 2వ బస్తీ, ఎర్రంపాలెం [ఖమ్మం]

నిర్బంధితుల విడుదలకు హైకోర్టు న్యాయవాదుల సంఘం విజ్ఞప్తి

కరీంనగర్, ఏప్రిల్ 25:

జాతీయ భద్రతా చట్టం క్రింద అరెస్టు చేసిన కార్మిక నాయకులను తక్షణం విడుదల చెయాలని జిల్లా హైకోర్టు న్యాయవాదుల సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

గోదావరి ఖని పారిశ్రామిక పట్టణంలోని భారత ఎరువుల కర్మాగారం ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి శ్రీ భిక్షుమయ్య, సింగరేణి కాలరీస్ నాయకులు శ్రీ సూర్యనారెడ్డి, శ్రీ పాండు, శ్రీ లక్ష్మణ్‌ను అరెస్టు చేశారు.

శీలియతో నవల



(నిన్నటివంచిక తరువాయి)

ఆ ఆలోచనతో స్నేహలత వెంటనే అలవి స్కూటర్ వెనకాల కూర్చుంది. ఎవరైనా చూస్తారనే బిడియం, భయం లేకపోలేదు కాని వాన్న వూల్లో లేదుగా! అన్నయ్య ఇవాళ్టికి ఇంక ఇల్లుకదిలి బైటికి వచ్చేలాగలేడు. శక్తివున్నవాళ్లు ఎవరు చూస్తే అనకేం ? అనేవారో వాళ్లకి తెలియదు. ఎవరో భార్యాభర్తలు వెళ్తున్నారనే అనుకుంటారు. భార్యాభర్తలు !.. స్నేహలత గుండెజారకాదు, సిగ్గుతో కళ్లు కూడా బరువెక్కాయి.

ఆ ఎయిర్ కండిషన్డ్ హోటల్లో అందులో ఫ్యామిలీరూమ్‌లో, అతని ఎదుట కుర్చీలో కూర్చున్న కాఫీ తీసుకుంటూ వున్నప్పుడు, స్నేహలతకి ఏ స్వర్గధామంలోనో విహరిస్తూన్నట్లుంది. సన్నగా సామ్యశాస్త్రికి వినిపిస్తోంది. ఎక్కడి నుంచి వస్తోందో కాని ఎల్లని నీలవుకాంతి, గదినిండావరుకుంటోంది. మంచిగంధపు వాసన మత్తుగా మైమరపిస్తోంది. కళ్లలో, చెవులలో, శరీరంలోని అణువుల్, ఆ స్వర్గం తాలూకు ఆనందాన్ని త్రాగుతూ ఉక్కిరి బిక్కిరి అయిపోతోంది స్నేహలత.

స్నేహలత పొందుతున్న సుఖాన్ని శశికాంత్ గమనించక పోలేదు. కాని గమనించనట్లే ముఖంపెట్టి, అవునాగానీ ఇవాళ రాంబాబు కాలేజికి రాలేదేంటి అన్నాడు.

స్నేహలత ఆ స్వర్గంలోంచి ఒక్కసారిగా త్రుళ్లిపడింది. ఇల్లూ, ఇంటి పరిస్థితులూ అన్నయ్యజీవితం కట్టలేని తండ్రి నిస్సహాయతా అన్నీ ఒక్కసారు కళ్లముందు కదలాడాయి. ముఖం విషాదంగా మారిపోయింది.

స్పీన్ చేస్తూన్న కాఫీ కప్పుని దూరంగా పెడుతూ ఏవిటి అలా అయిపోయారూ? ఒంట్లో బాగాలేదా ?'' అన్నాడు శశికాంత్,

స్నేహలత నిట్టూర్చి అదేంలేదు కాస్త యిటే అన్నయ్య ఇంక కాలేజీకిరాడు. అంతే అంది. ఆ మాటలంటున్నప్పుడు స్నేహలత కళ్లల్లో నీళ్లు తిరగడం శశికాంత్‌కి స్పష్టంగా కనిపించింది.

అంటే. . . . .''

స్నేహలత తలవంచుకొని 'కాలేజీ జీతం కట్టలేదు'' అంది.

శశికాంత్ పెదవి విరుస్తూ 'అవునా: డబ్బు' సమస్యానికి అంది ఉండదు. అలా గని ఏ స్నేహితుడి సహాయం అయినా తీసుకుంటాడా అంటే తీసుకోడు. పౌరుషం ఒకటి'' అన్నాడు.

స్నేహలత ఏం మాట్లాడలేదు.

అయినా మీరు ఒక్కటి చెప్పండి. 'స్నేహితులు అనేవాళ్లు ఎందుకు ? అవసరానికి ఆదుకోడం కోసమేనా ?''

ఈయన ఎంత మంచివారు! అనుకొంది స్నేహలత.

'మీరు మీమనుకున్నారో కాని, అతనిదగ్గిన వా సహాయాన్ని బహిరంగా నిరాకరించినప్పుడు నా మనసు చివుక్కుమంది సుమాంట్!''

'నేను అనుకున్నవాడు లేండి మీరు బాధపడి ఉంటారని''.

అనుకున్నారా ! అంటే మీరు నన్ను సరిగా అర్థం చేసుకున్నారన్నమాటే! ఇదిగో నేను ఆ డబ్బు ఆరోజు మంచి ఇలాగే ఉంచకాను పేంట్‌పేబులో అంటూ శశికాంత్ రెండు, పందిరూపాయల నోట్లుతీసి చూపించాడు. కాస్సేపు ఎవ్వరూ మాట్లాడలేదు.

ఒక్క సహాయం చేస్తారా ?

ఏవిటది అన్నట్టు చూసింది స్నేహలత.

ఈ డబ్బు మీరు కాదనకుండా ఇంటికి తీసికెళ్లి రాంబాబు జీతంకట్టి ఏర్పాటు చూడండి.

ఏవిటి మీరంటున్నది' అన్నట్టు చూసింది స్నేహలత.

అవును. మీరు కాదనకండి. శుభ్రాత్రి సహాయం చేసినవే లక్షిస్తే నాకు ఉంటనివ్వండి.''

స్నేహలత ఏం మాట్లాడలేదు.

'తీసుకోకపోతే నామీద ఒట్టే'

''అదికాదు. . . ఈ డబ్బు ఎక్కడదని అమ్మకాని, నాన్నకాని అడిగితే. . . .''

''ఏం ? నేను ఇచ్చానంటే వాళ్లు వీసుకోరా ''

''నాన్నకి అమ్మకి అభ్యంతరం లేకపోవచ్చు కాని, వచ్చే చిక్కల్లా బాబుతో, అన్న



1. జయప్రద : మిద్య జయతి (కథల పోటీలో రజత పతకం).
2. పల్లాంతర వివాహాలు : అతన్ను తాపాకు (పతీకలు, జరుగా (పపంచంలో మొట్టమొదటి ఇండస్ట్రియల్ కథలు.
3. (పేమ పిపాసులు : తామరాకుమీది నీటి బుడగలు.
4. నేటి సినిమాలు : బాయికా నాయకులు కుప్పిగంతుల విన్యాసాలు.
5. నా అభిమాన నటి : (శ్రీమతి సావిత్రి.
6. నా అభిమాన నటుడు : (శ్రీ ఎన్. టి. తారారావు.
7. దేవుడు : సర్వాంతర్యామి, పాపిష్టివాడులు అమ్మవారిని జపించే తారకమంత్రం (దేవుడు కరుణ)
8. మీకు నచ్చిన రచయిత : కాళ్లకూరి నారాయణ.
9. నా అభిమాన రచయిత్రి : రంగనాయకమ్మ.
10. నా అభిమాన రచయిత : జుత్తాబాబు.
11. నేటి రాజకీయాలు : కుప్పిగంతులు.
12. నా అభిమాన రాజకీయ నాయకురాలు : (శ్రీమతి ఇందిరా గాంధి.
13. నా అభిమాన రాజకీయ నాయకుడు : వర్షీయ లాల్‌బహదూర్‌శాస్త్రి.
14. నేటి నెలలు : తారాజువ్వలు.
15. నేటి విద్య : విద్యార్థులకు కొరుకుడు పడదని, నిరుద్యోగాన్ని శాశ్వతంగా పెంచ్రిలజేస్తున్నదీ.

(శ్రీమతి శ్రీగిరిరావు విజయలక్ష్మి, హైదరాబాదు.

లక్ష్మీ నరసింహస్వామి నిత్యప్రసాద పథకం (ప్రారంభం

హైదరాబాదు, ఏప్రిల్ 25:

ఆంధ్రాబ్యాంకు, (శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం (యాదగిరిగుట్ట) మధ్యే అధ్యక్షంలో యాదగిరి లక్ష్మీనరసింహస్వామి నిత్యప్రసాద పథకానికి బ్యాంకు మేనేజరు, భువనగిరిలో ఇటీవల (ప్రారంభోత్సవం చేశారు. వరంగల్ రీజియన్ మేనేజరు (శ్రీ టి. మాలకొండారెడ్డి పథకం అధ్యక్షత వహించారు.

ఈ పథకం (శ్రీ వెంకటేశ్వర (ప్రసాద దాన దేవాయ పథకం మాదిరిగా పూర్తిగా దీనిపై (పచారం చేయబడింది. శతపథకంలోని దాతలు కనీసం రు. 516 ఆంధ్రా బ్యాంకు (బ్రాంచుల ద్వారా పంపవచ్చని (శ్రీ మూర్తి చెప్పారు. దీనిపైన ఏటా వచ్చే వడ్డీని దాతల పేరుమీద యాత్రికులకు (ప్రసాదం పంపిణీ చేయటానికి వినియోగిస్తారన్నారు.

ముఖ్య అతిథిగా వచ్చిన దేవాదాయ శాఖ జాయింట్ కమిషనరు (శ్రీ అందిరావు మొదలియార్ (ప్రసంగిస్తూ, ఇతర (ప్రముఖ యాత్రా కేంద్రాలైన (శ్రీశైలం, భద్రాచలం, కాళహస్తి, పింఛాలంలో ఇటువంటి పథకాలను (ప్రవేశపెట్టవలసిన విషయం పరిశీలిస్తున్నారన్నారు. దేవుణ్ణి నుండి దాతలు విరాళాలు ఇచ్చేందుకు బాగా (ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ఆంధ్రాబ్యాంకు సేవలను ఆయన (ప్రస్తుతించారు. వరంగల్ (ప్రాంతంలో ఆంధ్రా బ్యాంకు చేపట్టిన వివిధ పథకాలను (శ్రీ మాలకొండా రెడ్డి వివరించారు.

'ఆప్‌కాబ్' అధ్యక్షులు (శ్రీ తుదరాజు రామలింగరాజు ఆప్‌కాబ్ రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవాలలో (ప్రసంగిస్తున్న దృశ్యం. (ప్రభుత్వ (ప్రిన్సిపల్ సెక్రటరీ (శ్రీ బి. ఎన్. రామన్, (ప్రభుత్వ ఆహార వ్యవసాయ శాఖ కార్యదర్శి (శ్రీ టి. ఎన్ ఆం. రావు, మేనేజింగ్ డైరెక్టరు (శ్రీ జి. కె. మారిస్వామిరెడ్డి, (శ్రీమతి నిర్మలారెడ్డి కూడా చిత్రంలో వున్నారు.

మెదక్ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు స్థలాల అన్వేషణ

హైదరాబాదు, ఏప్రిల్ 25 :

కీలక కర్మాగారాలకు సంబంధించి కార్య సాధక బృందం మెదక్ జిల్లా నందర్శించి కర్మాగారాల స్థాపనకు అనువయిన స్థలాలు తనికీ చేసింది. ఈ బృందంలో 11 మంది సభ్యులున్నారు లఘు పరిశ్రమల అభివృద్ధి కమిషనరు (శ్రీ రాం. కె. పే, దీనికి అధ్యక్షం వహిస్తున్నారు.

ఇలాంటి కర్మాగారాల స్థాపనకు రాష్ట్రంలో ఎంపిక చేయబడిన మూడు జిల్లాలలో మెదక్ ఒకటి.

ఈ కర్మాగారాల స్థాపనలో గల ఉద్దేశం వివిధ పారిశ్రామిక వస్తువులను అభివృద్ధి చేయడం, స్థానికంగా లభ్యమయ్యే మూలధనం ముడి సరుకులను ఉపయోగిస్తూ స్థానికులకు లాభసాటి ఉపాధి కల్పించడమే.

గజ్వేల్ వద్ద స్థానిక పెద్దలు అభ్యర్థనకు సమాధానమిస్తూ (శ్రీ పే (ప్రభుత్వం మాట్లాడుతూ పరిశ్రమలు పాంకెలిటేంగాను, ఆర్థికంగాను, నిలుపగలవా అనే విషయం పరిశీలించి వాటిని తగిన చోట్ల స్థాపించేట్లు తూడుంలు తమ కేంద్ర బృంద లక్ష్యమని చెప్పారు. పరిశ్రమలు నుంచి సిమెంటు, ఇంకా వార్డ్‌లోక్ పరిశ్రమలు ఈ (ప్రాంతానికి అగినవని తెలిపారు.

సిద్దిపేటలో ఆరోగ్యమంత్రి (శ్రీ మదన్ మోహన్ ఈ (ప్రాంతంలో ఎక్కువగా పరిశ్రమలు నెలకొల్పవలసిన అవసరం గలదని మిరించారు. పేదవ ఈ బృందం తమ యంత్రాలు, పెట్టం పెట్టవల్లి, పల్లి పూర్ బాంబువల్లి నందర్శించిం...

హత్యావేరంలో కరుణాకరన్‌కు జామీను విరాకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:

గుజరాత్ ఎం. పి. (శ్రీ జయదీప్‌సింగ్‌జీ (కాం. ఇం.) మోయకుడుగా వున్న ఎం. పి. కరుణాకర్ జామీనుకోసం పెట్టుకున్న దరఖాస్తును మెట్రోపాలిటన్ మజిస్ట్రేటు తోసిపుచ్చారు. ఇదివి 14 రోజులపాటు జ్యూడీషియల్ కస్టడీలో వుంచాలని ఆదేశించారు. ఇదివి వయస్సు 26 ఏండ్లు.

కరుణాకర్ వద్ద కొన్నాళ్లక్రితం ఒక వజ్రపుటుంగరం దొరికింది, యు పి కి చెందిన పేరుమోసిన బందిపోటుదొంగ జగదీశ్ ఇదివికి ఇవ్వగలరు (శ్రీ జయదీప్ సింగ్‌జీ నివాసభవనం ఆవరణలో పాతర్లు వుండే చిన్న భాగంలో ఆశ్రయం కల్పించడం జరిగింది. అయితే అదివ హత్యచేయబడిన స్థితిలో పోలీసులు ఈనెల 10వ తారీఖు.

గత డిసెంబరు 13వ తేదీ (ప్రాంతంలో దోపిడి—జంటహత్యల సమయంలో తనఉంగరం దొంగిలించబడినట్లు చెప్పబడుతున్నది.

హస్తప్రయోగము • నపుంసకత్వము

సెక్సు హాస్పిటల్



డా. A. పూర్ణచంద్రరావు

సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

Phone No : 63753

డాక్టర్ వి. విసుబ్బారావు R.M.P

ప్రసిద్ధ సెక్స్ టాన్స్ నిపుణుడు

హస్తప్రయోగము మరియు నపుంసకత్వము మరియు ఇతర లైంగిక బలహీనతలు గల పురుషులారా! మీ సమస్యలు ఎన్ని సంవత్సరాలుగా వున్నా, ఎన్ని మందులు వాడినా, ఎన్ని ఇంజక్షన్లు తీసుకున్నా, ఎన్ని ఆపరేషన్లు చేయించుకున్నా, ఎన్ని ఆయుర్వేద, యునాని, అల్లోపతి మందులు వాడినా, ఎన్ని ఎలక్ట్రో థెరపీ, మసాజ్ చికిత్సలు చేయించుకున్నా, ఎన్ని ఆపరేషన్లు చేయించుకున్నా, ఎన్ని ఎలక్ట్రిక్ బెల్టులు వాడినా, ఎన్ని ఎలక్ట్రిక్ పరికరాల

కోదాడ ఆరోగ్య కేంద్రం దుస్థితి: ప్రభుత్వ జోక్యానికి విజ్ఞప్తి

నల్గొండ, ఏప్రిల్ 25

నల్గొండ జిల్లా కోదాడ ప్రాథమికఆరోగ్య కేంద్రం సీనియర్ మెడికల్ అధికారి ఈ కేంద్రాన్ని తన వ్యక్తిగత ఆస్తిగా, సిబ్బందిని తన పైరెక్టుగా ఉపయోగించుకొంటున్నారని రాష్ట్ర హరిజన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. రాములు ఒక ప్రకటనలో ఆరోపించారు.

ఈ అధికారి తనకు రావలసిన ప్రయాణ భత్యాలు పెట్రోలు బిల్లులు వగైరాలను మీనమేషాలే లెక్కించుకుంటూ, సిబ్బందికి రావలసిన భత్యాలను బాకీలను మాత్రం ఇవ్వడం లేదు. వారికివ్వవలసిన మొత్తాలను బ్యాంకులో వేస్తున్నారు.

ఆస్పత్రి విధులకు హాజరు కాకుండా తన ప్రైవేటు ప్రాక్టీసునే చూసు కుంటున్నారు. కాని ప్రభుత్వం దగ్గరనుంచి వచ్చే ప్రాక్టీసింగ్ భత్యాన్ని వసూలు చేసుకుంటున్నారు.

ఆస్పత్రికి సంబంధించిన వస్తువులు, మందులను కూడా తన క్లినిక్‌కే తరలించారు. మందుల దురుపయోగం, ఆస్పత్రి విధుల దురుపయోగం కూడా పెద్దయెత్తున జరుగుతోంది.

ఈ అధికారికి ఈ పనులలో సహాయ డాక్టర్ అడుగు జాడల్లో నడిచి దేశాభివృద్ధి కార్యక్రమాలకి చురుకుగా పాల్గొనాలని ఉద్బోధించారు. శ్రీయుతుల వనవర్తి యాదగిరి, కె. కృష్ణమూర్తి, పి. శ్యామలయ్య, దామోదర్, వెంకటయ్య అంబేద్కర్ జీవిత విశేషాలను, ఆయన దేశానికి చేసిన సేవలను ప్రశంసించారు. శ్రీ శేఖర్ వందన సమర్పణ చేశారు.

దేవరకొండ కొత్త బి. డి. ఓ.

దేవరకొండ పంచాయితీ సమితి బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరుగా శ్రీ ఎన్. రంగిరెడ్డి ఇటీవల పదవీ బాధ్యతలను స్వీకరించారు.

600 సిమెంటుబస్తాలు పోలీసులచే స్వాధీనం

నల్గొండ, ఏప్రిల్ 25:

అత్యవసరవస్తువులచట్టంలోని అంశాలకు విన్నంగా హైదరాబాదుకు 600 సిమెంటు బస్తాలను తీసుకుని వెళ్తున్న నమూడు లారీలను విజయపురి పోలీసులు పట్టుకున్నారు.

లారీల డ్రైవర్లు అందించిన సమాచారాన్నిబట్టి మిర్యాలగూడా రెవిన్యూడివిజినల్ ఆఫీసరు శ్రీ ఉమా మహేశ్వరరావు నర్సైన పద్దులులేకుండా ఒక కాంట్రాక్టర్కు గిడ్డంగులలో ఉంచబడిన 6037 సిమెంటు బస్తాలను స్వాధీనం చేసుకున్నట్లు నల్గొండ పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ కె. ఎస్. వ్యాస్ ఒక ప్రకటనలో తెల్పారు.

ఈ సిమెంటు కాల్వలకు పూత పూయడానికి ఉద్దేశింపబడినది.

విజయపురి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ పి. ఎల్. నందారావు కేసు రాస్తున్నారు.

విద్యార్థి హత్యకేసుపై న్యాయ విచారణకు ఎ. బి. వి. పి. విజ్ఞప్తి

దేవరకొండ, ఏప్రిల్ 25:

నల్గొండ నాగార్జున కాలేజీకి చెందిన విద్యార్థి శ్రీనివాస్ హత్య కేసుపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని జిల్లా కలెక్టరును కోరుతూ అఖిలభారత విద్యార్థి పరిషత్తు నల్గొండ శాఖ టవున్ హాల్లో ఏర్పాటు చేసిన సంతాప సభలో తీర్మానించింది.

ఈనెల 3వ తేదీన శ్రీ శ్రీనివాస్‌ను ప్రత్యర్థి వర్గం వారు హత్య చేశారు. తెలియ జేస్తూ సమావేశం ఒక తీర్మానం సభకు నల్లగొండ బాలికల జూనియర్ అధ్యక్షత వహించారు.

కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ వి. కేశం రాజు అధ్యక్షత వహించారు.

శ్రీ శ్రీనివాస్ కుటుంబానికి సంతాపం తెలియ జేస్తూ సమావేశం ఒక తీర్మానం సభకు నల్లగొండ బాలికల జూనియర్ అధ్యక్షత వహించారు.

నల్గొండ జిల్లా

తుంగతుర్తి సమితిలో త్వరగా పశుగ్రాసం సరఫరాకు వినతి

నల్గొండ, ఏప్రిల్ 25:

తుంగతుర్తి సమితిలో పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉందనీ, ప్రభుత్వం త్వరగా పశుగ్రాసాన్ని సరఫరా చేయాలనీ తుంగతుర్తి మండల పశుగ్రాసం సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

తాసిల్ సభ్యులకు శ్రీమతి ఎల్లమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 15 రోజుల్లోగా పశుగ్రాసాన్ని తరలించడానికి చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి శ్రీ ఎం. ఎం. బేగ్ హామీ ఇచ్చారు. వృద్ధాప్యంలో పరిస్థితులు సక్రమంగా లేనివారు 53 మందికి బదిలీ వెలపటం ఆర్థికసమస్యం అందజేయడానికి పిలుగా బల్లా కలెక్టరు 8,000లు రూపాయలు విడుదల చేశారని శ్రీ బేగ్ తెలిపారు. చెడిపోయిన గొట్టపు బావులకు 15 రోజులలోగా మరమ్మత్తు చేయిస్తామని కలెక్టర్ నీటి సరఫరాధికం అసిస్టెంట్ ఇంజినీరు (అబ్జర్వేషన్) అన్నారు.

తుంగతుర్తి గ్రామంలో కొత్త తాలూకా ఏర్పాటు అయినందున మార్కెట్ యార్డును త్వరగా తుంగ తుర్తిలో ఏర్పాటు చేయాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

పోచం పాడు ప్రాజెక్టు రెండవ దశ ఏని ప్రారంభించి కూలీలకు పనులుకల్పించాలని కూడా సమావేశం కోరింది.

రైతులనుండి శిస్తు బకాయిల వసూళ్లు: సి. పి. ఐ. ఆరోపణ

హుజూర్ నగర్, కోదాడ, తాలూకాలలో దాదాపు ఇస్తు బకాయిల వసూళ్ల పేరిట రైతులను లనీ: ఇబ్బందులకు గురుచేస్తున్నారని సి. పి. ఐ. తాలూకా కార్యదర్శి శ్రీ నారాయణ రావు ఆరోపించారు.

ఆయన తాలూకాలలో 60 లక్షల రూపాయల కంటే నెల్లింపు పన్ను వారిలో అధిక భాగం హరిజనులు, వెనుకబడిన తరగతుల వారని ఆయన తెలిపారు వసూళ్లను ఈ సంవత్సరం నిలుపు దల చేయాలనీ, ఇది దోపిడీ కాటు పోలీసుల వల్ల పంట పూర్తిగా దెబ్బతిన్నందున నష్టపడిన రైతులకు శిస్తులు మాఫీ చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. [హి. స.]

క్రీడాకారులకు అర్జున అవార్డులు ప్రదానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25,

రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి 1979—80 లో తమ తమ క్రీడలలో ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శించిన 10 మంది క్రీడాకారులకు అర్జున అవార్డులను ప్రదానం చేశారు. వీరిలో ఒక మహిళకూడా ఉన్నారు. మరో క్రీడాకారిణి ఇందుపురి యుగోస్లేవియాలు ప్రపంచటేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనుటకు బహుమతి ప్రదానోత్సవానికి హాజరు కాలేకపోయారు.

అర్జున అవార్డులు పొందిన వారలో క్రికెట్ ఆటగాడు కపిల్‌దేవ్ కూడా ఉన్నారు.

మట్కా జూదగృహం నిర్వహించే నలుగురి అరెస్టు

నిజామాబాద్, ఏప్రిల్ 25

పట్టణంలో మట్కాజూదం గృహంనడుపుతున్న నలుగురిని జాతీయ భద్రతాచట్టం క్రింద పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు.

ఇలాంటి నేరాలకు వారు ఇంతకుముందు శిక్షలు అనుభవించిన వారేనని పోలీసు సూపరింటెండెంటు శ్రీ డి. మిన్నమూర్తి చెప్పారు. వారినిప్పుడు హైదరాబాదులోని చంచల్‌గూడా జైలుకు పంపిస్తున్నామన్నారు.

భారత ఆహార సంస్థ దగ్గర ధాన్యం. బియ్యం నిల్వలు: మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:

భారత ఆహార సంస్థ వద్ద మార్చి 15 నాటికి 30.64 లక్షల టన్నుల ధాన్యం, 42. 92 లక్షల టన్నుల బియ్యం నిల్వ ఉన్నాయి. వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఆర్ వి. స్వామినాథన్ లోక్‌సభకు ఈ సంగతి తెలియ చేశారు.

ఈ ధాన్యం 4. 25 లక్షల టన్నుల సూపర్ ఫైన్ ధాన్యం విదేశాలకు ఎగుమతికై కొనుగోలు చేయాలని, కాంట్రాక్టరు కుదిరినప్పుడు ఈ ధాన్యాన్ని ఎగుమతి చేస్తారని శ్రీ ఎస్. ఎం. కృష్ణ కు ఇచ్చిన వ్రాత పూర్వక సమాధానంలో ఆయన వివరించారు. అలాగే బియ్యం కూడా ఈ నిల్వలనుంచే ఎగుమతి చేస్తారన్నారు.

1980—81 ఖరీఫ్, రాబీ మార్కెటింగ్ తరుణంలో ఈ ఏడాది ఏప్రిల్ దాకా భారత ఆహార సంస్థ 21,19,900 టన్నుల ధాన్యాన్ని 13,90,700 టన్నుల గోధుమను సేకరించిందని చెప్పారు.

1981—82 మార్కెటింగ్ సీజన్‌లో 95 లక్షల టన్నుల గోధుమ సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు వ్యవసాయ శాఖ ఉపమంత్రి కుమారి కమలకుమారి తెలియ చేశారు.

1982లో మూడుచేపల రేవుల నిర్మాణం పూర్తి: మంత్రి వెల్లడి

కాకినాడ, ఏప్రిల్ 25:

విశాఖపట్నం, కాకినాడ, నిజాంపట్నం చేపలరేవుల నిర్మాణం 1982 లో పూర్తి కాగలదని మత్స్యశాఖ మంత్రి శ్రీ గోకా రామస్వామి సంగతవారం ఇక్కడ చెప్పారు.

శ్రీకాకుళంజిల్లా భావనపాడు వద్ద చేపల రేవు నిర్మాణానికి భారత ప్రభుత్వం రు. 1.5 కోట్లు మంజూరు చేసిందని, కృష్ణపట్నం చేపలరేవుకు బ్రిటిష్ విదేశీ అభివృద్ధి బాంకు రు. 16 లక్షలు ఇవ్వటానికి అంగీకరించిందని మత్స్యకారుల సహకార సంఘాల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన తెలియ చేశారు. తీర జిలాలలో అవసరమైన చోట్ల రోడ్లు నిర్మిస్తారని, అంతరులో చేపలరేవు నిర్మాణానికి వచ్చే జరిపిస్తారని అన్నారు. చేప పెంపకం, మంచినీటి, ఉప్పునీటి చేపల అమ్మకాల ద్వారా అదనంగా రు. 100 కోట్ల వంతున సంపాదించేందుకు యత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

అమలు జరిపిన సమాధానిక, ఫలితాలు చిన విజ్ఞానానికు సమాధానం ఇస్తూ మత్స్యకారులంతా సమైక్యంగా ఉండాలని ఆయన కోరారు. వచ్చే నెలలో మత్స్యకారుల రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేసి, కేంద్ర మంత్రులు కూడా అందులో పాల్గొనేటట్లు చూడగల మన్నారు.

గెడ్డం పెంచుకొనే హక్కు

బొంబాయి, ఏప్రిల్ 25:

భారతీయ అంతర్జాతీయ విమానాశ్రయాల సంస్థలో ఫైర్ ఆపరేటరుగా పని చేస్తున్న వాసుదేవన్ అనే వ్యక్తి మూడు నెలల నుంచి గెడ్డాన్ని పెంచుతూ వచ్చాడు. గెడ్డం పెంచడానికి వీల్లేదని తక్షణం గమనించుకోవాలని యాజమాన్యం వాసుదేవన్‌కి తాకీదు ఇచ్చింది. దాన్ని వాసుదేవన్ బొంబాయి హైకోర్టులో దావా వేశాడు. తనకి మొక్కుబడి ఉందని అందువల్ల పెంచుకుంటున్నానని, మర్చి ఫైరు ఆపరేటరు ముంబ అనే అతను ఏళ్ల తరబడి గెడ్డం పెంచుకున్నా అతనిపై ఏ ఆంక్ష పెట్టలేదని వాసుదేవన్ తన దరఖాస్తులో పేర్కొన్నాడు. సమానత్వం వ్యక్తిగత స్వాతంత్ర్యం, మత స్వేచ్ఛ అనే ప్రాథమిక హక్కులు తన కున్నాయని వాసుదేవన్ పేర్కొన్నాడు. దాన్ని కోర్టువారు వాసుదేవన్ గెడ్డం పెంచే హక్కు విషయంలో అధికారుల జోక్యం చేసుకోరాని పక్షంలో ఉత్తరవులు నిలుపుదల చేశారు.

పతిపక్షాలతో ఎన్నికల సర్దుబాటు: బి. జె. పి. సిద్ధమేనని వాజ్‌పేయి

కొచ్చిన్, ఏప్రిల్ 25:

ఇందిరా కాంగ్రెస్‌తో ముఖ్యముఖి పోటీకి వీలు కల్పించేందుకు ! పార్టీలో అయినా బి. జె. పి. ఎన్నికల సర్దుబాటు చేసుకోగలదని పార్టీ అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారీ వాజపాయి అన్నారు.

పార్టీ జాతీయ మండలి సమావేశాలలో పాల్గొనేందుకు వచ్చి విలేకరులతో మాట్లాడుతూ, పార్లమెంటులో ఈ విధంగా పార్టీల మధ్య సహకారం కొనసాగుతోందన్నారు.

శ్రీ వాజపాయిని కొచ్చిన్ విమానాశ్రయం నుంచి జాతీయ మండలి సమావేశాలు జరిగే కేల్విన్ నగర్‌కు పార్టీ కార్యకర్తలు వూరేగింపుగా తీసుకు వెళ్లారు. విమానాశ్రయంలో ఆయనకు ఘనంగా స్వాగతం చెప్పారు.

రాజకీయ, ఆర్థిక, అంతర్జాతీయ విషయాలపై తీర్మానాలనేగాక, విద్యా విధానంపై ఒక ప్రకటనను కూడా గురువారం జరిగే పార్టీ కార్యవర్గ సమావేశం చర్చిస్తుంది. ఇం. కాం. నియంత్రణ దోరణులను ఎదిరించడంలో సహకరిస్తానని సి. పి. ఐ. ఎం. చేసిన ప్రతిపాదన కూడా చర్చకు వస్తుందని శ్రీ వాజపాయి చెప్పారు. "హత్యా రాజకీయాల గురించి విషయంగా చర్చ జరుగుతుందన్నారు.

"హత్యా రాజకీయాల అంతం కావాలంటే కేరళ హింసాకాండను సి. పి. ఐ. ఎం. అనే తప్పుడు అభిప్రాయాన్ని తొలగించేందుకు పార్టీ జాతీయ మండలి సమావేశం కేరళలో జరుపు నిశ్చయించామన్నారు ఈ సమావేశాలు శనివారం ప్రారంభం కావాల్సి ఉన్నా, మట్టన్‌చేరిలో "కేల్విన్ నగర్— గాంధి మండపం సమీపంలో అందుకు తగు వాతావరణం అప్పుడే కనిపిస్తోంది. నగరంలో ఎక్కడ చూచినా పార్టీ జండాలు, ఆర్చులు కనిపిస్తున్నాయి.

విదేశాల్లో ఉద్యోగాల పేరిట దగాచేసిన వ్యక్తి అరెస్టు

హైదరాబాదు, ఏప్రిల్ 25:

రు. 16 లక్షల మేరకు మోసం చేసిన ఇద్దరు మోసగాళ్ళలో ఒకరిని రాష్ట్ర క్రైమ్ బ్రాంచి సి. ఐ. డి. అరెస్టు చేసినట్లు పోలీసులు ఒక ప్రకటనలో తెల్పారు.

ఈ మోసగాళ్ళు నల్గొండ, కరీంనగర్ కు చెందినవారు. వీరు 1974నుంచిలో ఒక్కడ ఒక కంపెనీ పెట్టారు. వారు లిబియాలో తాము నిర్మిస్తున్న ఒక ప్రాజెక్టులో ఉద్యోగాలు ఇస్తామని ఆంధ్రప్రదేశ్, కేరళకు చెందిన 375 మంది అభ్యర్థులనుంఇంటర్వ్యూ చేశారు. వారి వద్ద ప్రయాణ ఖర్చులు ముట్టగువాటికోసం మనిషికి 16 లక్షలు వసూలు చేసి పరారయ్యారు. 1980 మార్చి 2వ తేదీనుండి వీరు పరారీలో ఉన్నట్లు ఈ ప్రకటన తెల్పింది.

నంద్యాలబస్సుపై దాడి: పోలీసుల వివరణ

నంద్యాల, ఏప్రిల్ 25

నంద్యాలనుండి బనగానిపల్లికు ప్రయాణమైన మిని బస్సులో మల్లగోవిందరెడ్డి, అతని దాయాది వెడుతూ ఉండగా నంద్యాల పాణ్యం మధ్యనెరవాడమెట్ట దగ్గర సాయుధవ్యక్తులు 13 గురు మాంధిగా జీపులో వెళ్లి కాపు కొని ఉన్నారని, మిని బస్సు రాగానే ఆ ప్రయాణీకులను దిగమని చెప్పగా వారిలో గోవిందరెడ్డి దిగి పారిపోతూ ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు అతడిని పట్టి నరికి చంపారు. దయాదిని వెంట పట్టుకుపోతూ పోలీసు వారు అదే రాత్రి తమ్మరాజుపల్లి వద్ద ఉంచి కామంచివోలు దగ్గరకు తుల్లగోవిందరెడ్డి దాయాదిని విడిపించాలని పోలీసువారు చెప్పారు. డి. వై. ఎస్. పి శ్రీ యస్. హనుమంతరావు పర్యవేక్షణలో పద్మావతి సర్కిలు ఇన్‌స్పెక్టరు శ్రీ బి. కృష్ణమూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నారని, ఆస్తి విభజన తగాదాలవల్ల, ఈ నేరం జరిగినట్లు వారు అనుమానిస్తున్నారు.

అభ్యుదయ సంఘం పులివెందుల శాఖ

పులివెందుల ఏప్రిల్ 25:

ఇటీవల పులివెందుల తాలూకా అభ్యుదయ యువకుల సమావేశమై పులివెందుల తాలూకా శాఖ ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. సమావేశానికి శ్రీ జి. శివప్రసాద్ అధ్యక్షత వహించారు. అభ్యుదయ యువజన సంఘం అవశ్యకతను గురించి, శ్రీ టి. జయప్రకాశ్ రెడ్డి ప్రభృతులు ప్రసంగించారు. సమావేశంలో ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ జి. శివప్రసాద్, ఉపాధ్యక్షులు శ్రీ కె. నాగరాజు, డి. జయచంద్రారెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీ వి. సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీ పి. అబ్దుల్‌కుమార్ రెడ్డి, కోశాధికారి శ్రీ ఎస్. రాజశేఖరారెడ్డి.

గర్భస్థ పిండం మెదడుకు శస్త్రచికిత్స

బోస్టన్, ఏప్రిల్ 25:

మాతృ గర్భంలో పరిపూర్ణంగా పెరిగిన పిండం మెదడుకు ఇక్కడ మహిళా ఆస్పత్రిలో శస్త్ర చికిత్స చేశారు. ఇటువంటి శస్త్ర చికిత్స చేయటం ప్రపంచంలో ఇదే మొదటి సారి.

గర్భస్థపిండం మెదడులో అవాంఛనీయమైన ద్రవాన్ని పైకి తోడటానికి ఈ ఆపరేషన్ చేయవలసి వచ్చింది.

నెం తక్కువగా పిల్లవాడు పుట్టాడు. కాని ఓజస్సు కొంత బుద్ధి మాంద్యంతో బాధపడుతున్నట్లు డాక్టరు చెప్పారు.

చిత్రసమీక్ష

ధర్మమార్గ ప్రవక్త "త్యాగయ్య"

శ్రీరామచంద్రుడు తెలుగువారి ఇష్టదైవం. త్యాగరాజు తెలుగువారి పూజాఫలం.

రెండు శతాబ్దాల చిల్లర సంవత్సరాల క్రితం అప్పటి తంజావూరు సంస్థానంలోని తిరువారూరులో జన్మించిన కంఠర్ల త్యాగబ్రహ్మం నాదబ్రహ్మోపాసనతో, రామభక్తి పరాయణత్వంతో సృష్టించిన 'రామవేదం' తరతరాలుగా సంగీతోపాసకులకు, సంగీతప్రేమికులకు ఆలోకానంద సంధాయినిగా ఉంటుంన్నది. అలతి అలతి పదాలలో అత్యున్నత భావాలను పొదిగి త్యాగరాజు వాగ్గేయకారులనిగా అజరామరమయిన కీర్తిని ఆర్జించుకున్నాడు.

దాదాపు మూడు దశాబ్దాలుగా తెలుగు పాఠకులకి, ప్రేక్షకులకి సుపరిచితులు అప్పులు అయిన బాపు, రమణలు కన్నులపండుగగా (ఫోటోగ్రఫీ, బాబా ఆర్ట్) ఆవిష్కరించిన "త్యాగయ్య జీవితాన్ని విడిచి పాము చేసిన మెట్టవేదాంతి కాకపోవడం ప్రశంసనీయమైన విషయం. ఆతని జీవితరాగం, కీర్తన రాగం లాగే ధర్మబద్ధమయినది. ధర్మమార్గ దర్శనం కూడా అయింది.

భగవద్భక్తులందరి మల్లేనే త్యాగయ్యకూడ జీవితంలో ఎన్నో పరీక్షలు ఎదుర్కొన్నాడు. కన్న తండ్రి తనకు చూపిన మార్గాన్ని ఆ తండ్రిలాంటి అన్న తూచాడించుకుంటే భరించాడు. కాని బెదిరిపోలేదు. రాజాశ్రయ సంపదన, ధన సంపాదన మాత్రమే పురుష అక్షరాలుగా, సమర్థతగా చెల్లిన సంఘంలో ఆ రెంటికీ మించిన సద్గుణం మరొకటిఉన్నదని త్రికరణశుద్ధిగా విశ్వసించి ఆచరించాడు,

సమాజహితం కోసం జీవితాన్ని అర్పించే మనిషికి ధన సంపాదన ఒక అవరోధమే త్యాగరాజు తనదం కోసం బలికినవాడుకాదు. కర్మసాధనకు శరీరం అవసరంగనుక, శరీరం కుండాలంటే తిండిఅవసరంగనుక ఆ అవసరం తీర్చుకోడానికి పెద్దలు నిర్దేశించిన ఉంచ వృత్తిని స్వీకరించాడు. అదికూడా "శం తకు మించి స్వీకరించడానికి అనుజ్ఞ లేదమ్మా" అని ఖ్యుడుకూడా అనేటంత ధర్మబద్ధంగా సాగించాడు.

త్యాగరాజు సాంస్కారిక ధర్మాన్నే కాదు, సాంఘిక ధర్మాన్ని కూడా పాటించినవాడు. తనకు అన్నివిధాల చేదోడు వాదోడై నిలిచిన సమా ధర్మపత్నిని (కె. ఆర్. విజయ)కమలలో ఆయన సరాగ జీవితం గడిపాడు. ముద్దులొలికే బిడ్డను కని ఆ అమ్మడికి తన 'అమ్మ' పేరుమీద పేరు పెట్టుకున్నాడు.

అనూయాపూరడయిన అన్న జోసేం మత్సరంతవల్ల తామపంతాయుతాన్ని కోల్పోయి పెదకడానికి బయలుదేరిన వేళ భార్య వెంట వస్తానంటే రాముడొస్తే ఎవరు పోరతి పడతారు? 'నమవు దేవుళ్లనిచేసి పూజింపు' అని చెప్పి త్యాగయ్య వెళ్లిపోతే ఆ పలాసను తానంగా మన్నించిందా బిడ్డలు, ఆ శాసనం ఒకటే ఆలంబనగా భర్త ఒప్పించాడా బతికుమారైవివాహ సమయంలోసీతారామకళ్యాణం త్యాగయ్యకు కనిపించడం సాగనైన వ్యాఖ్య. కాని "మా బాబుకి చెట్టుబట్టగ" అన్న కృతికి చిత్ర రూపం ఇచ్చి ఉంటే మరింత మనోహరమయిన తెలుగు సాంస్కారిక ఘట్టం రూపు దిద్దుకునేదేమో?

మంచి సినిమాలు చూసినవారికి, చూడాలనుకునేవారికి అంటాటి త్యాగయ్యను గుర్తుకు తెస్తున్న కె. వి. సోమయాజులు త్యాగయ్య పాత్రకు జీవం పోయడానికి తన తనువు ధారపోశాడు. త్యాగయ్య భక్తులు కమలగా కె. ఆర్. విజయ పొందికతనం, ఒద్దిక మూర్తి భవించి నట్లు కనిపించింది. రావు గోపాలరావు, జాన్సీ బాగా నటించారని వేరే చెప్పనక్కర్లేదుగాని కాంట్రాస్ట్ కోసం వారి పాత్రల్ని ఆలరూపాందించడం అవసరమా అన్న అనుమానం కలగకపోదు. రాముడు (రాంబాబు) సీతమ్మ (సంగీత) పాపను (అర్జున్ జనార్దనరావు) చూడనుబ్బటగా ఉన్నారు.

కె. వి. మహాదేవన్ అద్వయాన బాల సుబ్రహ్మణ్యం, సుశీల, బాలకి, వాణి జయరామ, శ్రీనివాస్ పాడిన కీర్తనల తీర్మాణాలు అమ్మవారో, ఇప్పటికే రికార్డు సృష్టించింది తెలుగువారి సంగీత ప్రియత్వాన్ని బహుజనపు చేశాయి. శ్రీ వేటూరి సుందర రామమూర్తి వ్రాసిన "మానస వాదనం" పాట పొందికగా ఉన్నది.

అన్ని పూర్తయినవారు ఈ చిత్రం విడుదల చేశారు.

—శివ

విషవాయువువల్ల చనిపోయినవారికి ఆర్థిక సహాయం

కరీంనగర్, ఏప్రిల్ 25:

కరీంనగరు తాలూకా మానుకొండూరులో బావిలో ఏర్పడిన విష వాయువువల్ల మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సంక్షేమ నిధి నుండి ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం నిధుల్ని చేయిస్తున్నట్లు జిల్లా కలెక్టరు శ్రీ కె. ఎస్. అమ్మ తెలియ చేశారు.

బావిలో దిగి పనిచేయడానికి గాను నలుగురు వ్యక్తులు ఒకరి తర్వాత ఒకరు విషవాయువుల్ని పీల్చి అక్కడికక్కడే మృతి చెందారు.

తాత్కాలికంగా వీరికి రెవిన్యూ విభాగం నుండి నష్టపరిహారం రూపాయలు ఇప్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇదే విధంగా పెద్దపల్లి తాలూకా సుందిళ్ల గ్రామంలో బావి లోతు చేయడానికి దిగిన ఇద్దరు వ్యక్తుల మరణంగా వారి కుటుంబాలకు కూడా ఆర్థిక సహాయం అందజేశారు. (పా. వి.)

నరములబలహీనత, నపుంసకత్వము

ఉత్తమ చికిత్స చేయబడును

జాతీయ శక్తి నూతన యవ్వనం నులభాంపత్యజీవితమునిచ్చు పెండ్లి ముందు పెండ్లి తర్వాత సంప్రదించండి.

Dr. Z. H. ROY (Govt. Regd.

Dr. K. Kesava Rao Govt. Regd)

ఆసియా క్లినిక్, K.1C.X రోడ్, సంధ్య టాకీసు ఎదుట, హైదరాబాద్—500 020.

బ్రాంచి :— కృష్ణ టాకీసు వద్ద కడప - 1.







ఆంధ్రపత్రిక
ఆదివారం అనుబంధం

దేవాలయాల్లో ధ్వజులు

[illegible] ధర్మతికర్ దేవాలయోద్ధరణ [illegible] వస్తువుల గురించిన చర్చాంశ [illegible] ప్రచురిత మౌతూ వ్నాయి [illegible]పిటివి చదివితివి! మరికొన్ని చదువ [illegible] పోయితిని... "చదివినంతదాక [illegible] – తెలిపినానిదని తీరు [illegible]న... చూచినంత నాకుదోచినంత [illegible] హాయుదలచినిద్ది వ్రాసినాడి..." [illegible]గా బహుజన వాసమయిన [illegible]లయములోనే నా నివాసము...కాక [illegible] పురములో ప్రతిమూర్తికి నివాస [illegible] ఆలయాలు అభివృద్ధి చెందుతూ [illegible]నాయి. కులానికొకటి.. కూడబెట్టిన [illegible]పై నమ్మకంధారం వడకుంటూ [illegible]టి పుష్పిధిలో ఆలయకమేటి [illegible]ందు తనకు సముచిత స్థానం లేదనో [illegible]త్వహాణ రాజిడికి హరహరాయ [illegible]మంత్రాలు కుతంత్రాలు మించిపోతున్నా [illegible]మరి సాక్ లేక స్వయం ప్రతిపత్తి పోక [illegible]రించలేదనో ఏకాకులో ఆడగడుగునా [illegible]లు – దానికి అంతంపట్టించుకో [illegible] దైవంమదిభక్తిచే త్యాగనిరతిని [illegible]ల్లించే దబ్బుకు ఉంటాయి లెక్కలు... [illegible] నిర్వాహణ సంఘము... పైనాది [illegible]ఆస్తుల...రాజిడి పోటళ్ళు వ్యవహారాల [illegible]మాలిబ్బుల వద్దుల ఇక్కులు ఇక్కటు [illegible]త్రల మొక్కులు పెక్కుగానున్న [illegible]పూజామవ్యాధిపత్యాలగురించి పట్టించు [illegible]కోవే పట్టింపులకు తీరికెక్కడిది ఆదువ [illegible]

తీరె 'మొక్కులు... అవతల మా జీవి తపుహక్కుల సాధింపుకై మాద్రుక్కులు అన్నట్లుగా యెవరికి వారు ఏడువులు తుడువులు ఆలయకోశాల్లో నిండుతాయి ముడువులు అప్పుడొకరు యిప్పుడొకరు యెప్పుడుపడితే అప్పుడు ఒకరికొకరు కలువని విధంగా స్వామిదర్శనానికి రాక పోకలు...మరి ఆలయాల్లో భక్తులకు లభించేవి చంచెడు తీర్థము కానంత ముక్క కొబ్బరిచెక్క దానితో పూజారి బాధ్యతసరి భక్తుని ఆవేదన తీరుమరి, విశ్వాసము ... శర్మాలయంలో స్వామి ఆడుగులు పూజారులు తాకాలి.. వారిలితుకించ భక్తులు ముడువు చెల్లించాలి పాపాలు పారిపోతాయి. భక్తులే తాకితే ఆలయ మూర్తి మడిలో నుండి మైలపడి పోతాడు మరి...మహితల జీవ కోట్లు నృష్టించు పాలించు పావన మొనరించు త్రిభువన మోహనుని గుళ్ళో మూర్తిగా మలిపించి ప్రతిష్ఠించి మైల మళ్ళ తెరల నడుమ తెంమిది భాగవతాలు కుక్షికోసమా, మరి భగవంతుని కుక్షినింపనా, పరి...ఆలయాల్లో యెవరైతేం మనోవాక్కాయ కర్మల అనగా మానసికంగా శారీరకంగా వస్త్ర పరంగా వాక్పరంగా కర్మపరంగా అందరు శుద్ధులై పరిశుద్ధ బుద్ధివి స్వామిని సేవించాలి ధ్యానించాలి ఆయన ఆయారూప నియమావళి మంత్రాలు

కంఠశోషగాగ గడగడ మంత్రాలు బట్టి కొట్టి నడత వట్టి పేయ విత్తనంబు నినుక నెత్తినట్లుండగూడు నరయనీదు విధుల నమర నాధ ...అన్నట్లు

మంత్రాలు మేంపాడాలి...అర్థాలు మీకు తెలియవు వినండి...తరిస్తారు...అర్చించండి యుద్ధరింప బడతారు...గర్భగుడి కడవకావలమీరు కడవ కేవల పరిమళ సుగంధచందన ఫలతాంబూలములనడుమ అని మా కడువుల నడుమ నలిగి మీకు సత్ఫలితానందిస్తాయి అపదపుడపుడీవన నాలు విని విసిగి పోడమేమిటి ఎదిరించి పోయాను–వీడెవడో ఎదురు మనిషి యా అటలు. కుదరవీయదు...నిర్వాహకులకు వీనికి నడుమ ఏడువుల మంత్రాలు...(చెప్పుడు మాటలు చేదు మరి మాత్రం.) ఎడువులు అందులో అవసరాలకు అడుగులు వేయువారు అలగి మణగి యుండక తప్పదు మరి..

కుల సంఘాలు రహస్య సమావేశాలు బయటి చేదికల్లో హిందువుల మంతా ఒకటె...కుల దేవుళ్ళు. కొల దేవుళ్ళ ముందు మరో కులం కాకి వారరాదు... దీనిపై మన రాజకీయాలు ... పూజ కీయాలు...దానిపై వేద పురాణేతిహాస తత్త్వోపయావ వాక్యాల యిరువైపుల మొనల కత్తులు సంఘాల చీలికలు స్పర్థపునాలికలు జిహ్వాలు జాచి యింటా బయటా జవురుకుంటుంటాయి. దేవుని తెలియ యే బాస యేమంత్రం...యివన్ని భువకు దేవుణ్ణి తెలియుటకు మావలు చాలవు... నిర్మల మనస్కుడే వాడందరి వాడు, యిద అందరి పాత్రు...యిందులో ఒకని పాత్రు మరొకనికి చిత్త విభవ యిలా వ్రాస్తూ బోతే పేజీల కదువ కాలంలో వత్రికల వారెక్కడ వేస్తారు... ఒక ముఖ్యమయిన సంగతి ప్రజా స్వామ్యంలోనే కాదండి'ద్విజాల సత్యాలో' కూడా ఒకరి మతాన్ని ఒకరు ద్వేషించ వీలేదు అయితే ఒకరి మతం మరొకరికి ఘాతకం పాతకం కొట్టితుట్టరాదు... మానవుడు అన్నట్లుగా ఆశ అరగించ! వృత్తి ననుసరించ! భోగ–మనుభవించ యోగమభ్యసించ–నాయువట్టు ఎరున కందు మితము పొందు–యగును గాదె

మేలునమరనాథ...అనువిద్దిలోకోద్ధారకు లైన మూర్తి ప్రతికలముందు బెల్లం వేస్తలు భక్తి–అందుకు తగిన భక్తులు పెంచే కన్నా... నా యాదర్శ ప్రతికల యాదర్శ విశేషలీలాంశములపై గాన ప్రబోదాన్వితమును గ్రోలుచు తత్కృత్యముల పొందు విచారము ఆలయములందు

అందరొకేసారి కూడిక యందు కలసి పంచుకొనిన చిత్త ప్రసాదమే ప్రసాదము తీర్థ ప్రసాదములు ప్రసాదములు కావు అట్టి కార్యములు చేయు వారే ద్విజులు వారు గలిగినవే దేవాలయాలు అలకానివి చీకటి పిట్టల గృహాలు. ఆకటి పొట్టల ఆలయాలు... గుర్తించండి మరి.

—గాధిరాజు పాల్మూరు

డిగ్రీస్థాయివరకువాణిజ్యవిద్యపై అధ్యాపకుల అభిప్రాయములు – ఒక పరిశీలన

ఈమధ్య కాలములో వాణిజ్య కోర్సులలో చేరు విద్యార్థులసంఖ్య చాలా ఎక్కువగా పెరిగిన విషయం అందరికీ తెలిసిన విషయమే. విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్య అధ్యయనం చేసేవారి సంఖ్య ముఖ్యంగా వాణిజ్య కోర్సులు అధ్యయనం చేసేవారి సంఖ్య, ఆర్థిక రంగ అవసరాలకు మించి, పెరగడం వల్ల యూనివర్సిటీ (గాంట్) కమీషన్ వారు విచారం వ్యక్తంచేయడంజరిగింది.

ఒకవైపు వాణిజ్య విద్యనభ్యసించిన గాడ్యుయేట్లలో నిరుద్యోగం ప్రబలుతుంటే, మరొకపక్క వాణిజ్య విద్యా సంబంధమైన అకౌంటెంట్లు, ఆఫీసు మేనేజర్లు, సెక్రటరీలు,ఆర్థిక మరియు బ్యాంకింగు రంగాలలో నిపుణులవంటి వుద్యోగాలలో కొరత నెలకొని వుండటం విచారించదగినది. దీనినిబట్టి సంఖ్యా పరంగా జరిగిన పెరుగుదలతో సమంగా వాణిజ్య విద్యా ప్రమాణాలు పెరగలేదన్న విషయం గోచరమవుతుంది. అంతేగాక వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక, వాణిజ్య, బ్యాంకింగురంగాల అవసరాలకు అనుగుణంగా వాణిజ్య విద్యాప్రమాణాలలో మార్పురాలేదు. వాణిజ్యశాఖతో సంబంధమున్నటువంటి అనేక మంది విద్యావేత్తలు, ప్రొఫెసర్లు, అధ్యాపకులలో సైతం వాణిజ్య విద్యాకోర్సులలో మార్పు తీసుకురావాలన్న కోరిక మేరకు అభిప్రాయాలు వ్యక్తంచేయడం జరిగింది.

పై విషయాలను దృష్టిలో వుంచుకొని ప్రస్తుతం కళాశాల స్థాయి వరకు నెలకొనివున్న వాణిజ్య కోర్సుల పరిధి, నిర్మాణం విషయంపై వాణిజ్య శాస్త్ర అధ్యాపకులనుండి అభిప్రాయాలు సేకరించడం జరిగింది. ఈ పరిశీలన కోసం నాగార్జున విశ్వవిద్యాలయానికి అనుబంధముగానున్న కళాశాలలోని అధ్యాపకులలో దాదాపు 35 మంది నుండి అభిప్రాయాలు సేకరించడం జరిగింది. వయస్సు, అనుభవమును బట్టి అభిప్రాయాలు మారే అవకాశం గమనించి వివిధ వయోపరిమితులకు, దాదాపు 1 సం. నుండి 15సం.ల పైవరకు వాణిజ్య విద్యాబోధనలో అనుభవంవున్న అధ్యాపకులకు ప్రాతినిధ్యం యివ్వడమైనది. ఈ అభిప్రాయ సేకరణలకు ప్రశ్నావళి పద్ధతి వుపయోగించడమైనది. ఈ పరిశీలనలో కనుగొనబడిన ఫలితాలు ఈ క్రింది విధంగా వున్నాయి.

పరిశీలనకు తీసుకున్న 35 మంది అధ్యాపకులలో ముగ్గురు అధ్యాపకులు వాణిజ్య కోర్సుల పరిధి, విషయం, చదువు ముగిసిన తర్వాత విద్యార్థులకు వుద్యోగము పొందడానికి గానీ, స్వతంత్రముగా ఎదైన్నా ఒక వ్యాపారం లేదా పారిశ్రామిక సంస్థను ప్రారంభించుటకు గానీ అవసరమైన పరిజ్ఞానాన్ని, నిపుణత పొందుటలో ఏమాత్రం సహాయం చేయలేక పోతున్నాయని చాలా మంది ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.

అంతేకాక దాదాపు 84 శాతం మంది వివిధ స్థాయిలలో వస్తుతమున్న వాణిజ్య కోర్సుల పాఠ్యాంశాల విషయము, పరిధి



ప్రస్తుతమున్న వాణిజ్య కోర్సులలో చాలా సంకుచితము. ఇంటర్ స్థాయిలో వున్న సిలబస్ డిగ్రీ స్థాయిలో పునరావృత్తమగుట, విషయాలు విద్యార్థుల విజ్ఞాన సముపార్జనకు అంతగా తోడ్పడవని అభిప్రాయపడ్డారు.

[3] బాగా చాలా కొద్ది మంది మాత్రమే, ఇంటర్ స్థాయిలో సబ్జక్టులు మార్పు విషయంపై సూచనలు చేయడం జరిగింది. టైపురైటింగు, షార్ట్ హేండ్ మరియు జనరల్‌నాలెడ్జి [పారశాస్త్రానికి బదులుగా] వంటి సేవర్సును ఈ దశలో ప్రారంభించడం జరగాలని సూచించారు. ఇలా చేయడం వలన, ఇంటర్మీడియట్ దశ ముగించు కొన్న విద్యార్థులు కొన్నిరకములైన వుద్యోగాలు పొందడానికి వీలుగా వుంటుందని వీరి అభిప్రాయము.

చాలామంది [దాదాపు 87.5 శాతం] ముగించుకొని విద్యార్థులు [illegible] వుద్యోగాలు, పైలోగాళ్ళు, టైప్ కీపర్లు, పోర్టు కీపర్లు వంటి వుద్యోగాలు పొందడానికి అవసరమయ్యేట్లుగా తయారుచేయ [illegible] అభిప్రాయం వెలిబుచ్చారు.

[4] 81 శాతంమంది అధ్యాపకులు, ఇంటర్ స్థాయిలోని పాఠ్యాంశములు మరలా డిగ్రీస్థాయిలో పునరావృత్తమవుతున్నాయని అసంతృప్తి వ్యక్తం చేశారు. మరియు డిగ్రీస్థాయిలో వాణిజ్య కోర్సులలో మార్పులు ఎంతైనా అవసరమని వీరు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతమున్న 'వాణిజ్య భూగోళ శాస్త్రము' వంటి పాఠ్యాంశములు తీసివేసి వాటిస్థానములో 'బిజినెస్ మేథమేటిక్స్,' మేనేజిమెంటు, మరియు ఆదాయపుపన్ను వంటి పాఠ్యాంశములు వుండవలెనని సూచించారు. ఈ నూతన పాఠ్యాంశములు డిగ్రీస్థాయిని మరింత పటిష్టముగానూ, సమగ్రతముగానూ చేయవలెనని తెలియచేశారు.

[5] డిగ్రీస్థాయిలో సిలబస్‌ను, వార్షర్ ఎకౌంటెన్సీ, కంపెనీ సెక్రటరీప్, అడ్మినిస్ట్రేటివ్ మరియు మేనేజిమెంటు కోర్సులవంటి ప్రొఫెషనల్ కోర్సులు చదవడానికి అవసరమైన పునాది ఏర్పరచే విధంగా రూపొందించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాక సిలబస్ రూపొందించే విషయంలో 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్సు' వంటి ప్రొఫెషనల్ సంస్థను, వ్యాపార పరిశ్రమల రంగాలనుండి ప్రముఖులను సంప్రదించాలని, వారి అభిప్రాయాలకు తగు ప్రాధాన్యం యివ్వాలని వీరు అభిప్రాయపడ్డారు.

[6] ప్రస్తుతము అనుసరిస్తున్న బోదనా పద్ధతులు, విద్యార్థినీ విద్యార్థులలో సృజనాత్మక శక్తిని కలిగించేవిగా లేవని, స్థబద్ధతను, నిరుత్సాహమును కలిగించే విధంగా వున్నాయని, దాదాపు అధ్యాపకులందరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. తరగతిలో విద్యార్థినీ విద్యార్థుల సృజనాత్మక శక్తిని పెంచి వారిని చైతన్య పూరితులుగా చేసేటటు వంటి సెమినార్లు, సింపోజియంలు, సామూహిక చర్చలు ప్రవేశపెట్టే విషయంపై అంగీకారం తెలిపారు. నూతన బోదనా పద్ధతులను

(మిగతా 8 వ పేజీలో

మచిలీపట్నం మహిళా సేవామండలి నిర్వహణలో అనాథశరణాలయం

నాల్గు దశాబ్దాలకు పూర్వం మచిలీపట్నంలోని కొద్దిమంది సాంఘిక సేవాకర్తలు పూనుకుని మహిళామండలి నిర్మాణం చేసారు. అప్పట్లో ప్రజలలో దేశభక్తి ఉరకలెత్తున్న రోజులు. గాంధీ మహాత్ముని పిలుపు మీద ప్రజలు తమ సర్వస్వదాయ పూర్వకమయిన జీవనవిధానములు త్యజించి ఎలాంటి త్యాగము చేసేందుకైన సంసిద్ధులుగా వున్నారు. ఆ వుత్సాహం, ప్రేరణ మహిళాలోకంలో బలపడుతున్నట్లుగా ఉండటంతో, స్త్రీలలో కూడా త్యాగశీలత పెంపొందించుటకు ఈ మహిళా మండలి స్థాపించబడింది. అనేక మంది మహిళలు సాంఘిక సేవ చేయుటే ఆదర్శముగా పెట్టుకొని జాతి సేవ చేసేందుకు సంసిద్ధులైనారు. యింత దీర్ఘ చరిత్రలో యింకనూ సాధించవాల్సిన కార్యక్రమాలు ఎన్నియో మిగిలియున్నాయి.

అందుకు ఈ మండలి ముందుకు వచ్చి ఆ కార్యక్రమాలను చేపట్టింది. తుఫాను (1977) అనంతరం ఈ మహిళా సేవా మండలి చేసిన సేవలను గుర్తించి అనాథ శరణాలయము, తుఫాను ప్రమాదాలకు గురియైన స్త్రీలకు నివాస గృహాల నిర్మాణమునకు గాను ఒక విదేశీ సంస్థ వారు వారి ధర్మ నిధి నుండి ధన సహాయం అందజేశారు. దీనికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆమోదించి వీరు కూడా కొంత ద్రవ్య సహాయము చేయటంతో రెండున్నర లక్షల రూపాయల అంచనాతో కూడిన ఈ ప్రణాళిక దాదాపు పూర్తికావస్తున్నది.

25 మంది అనాథలకు పునరావాసం ఏర్పాటు చేసి, వీరిలో పేదరిక భావన పోగొట్టి మానవోన్నత్య భావము మనస్సులో స్థిరపడేటట్లు చేసి, యితరులకు సహాయపడుతూ చికిత్స చేసే పనియందు నిమగ్నులగుమండటం ఈ పథకం లక్ష్యం. యిది పారంపర్యంగా వచ్చే నిలువలను, ఈ కాలపు మానవతా దృక్పథముతో సమ్మేళన చేయటం దీని ధ్యేయమని ఈ మండలి అధ్యక్షురాలు శ్రీమతి దుర్గ్ల వెంకటరమణమ్మ గట్టి నమ్మికతో చేస్తున్న కృషి ఎంతైనా ప్రశంసనీయంగా వుంది.

25 మంది నివాసులతో ఒక గృహము నిర్వహించే బాధ్యత ఈ మహిళా మండలి చేపట్టం, అందులో మండలికి వున్న స్వల్పవనరులతో ఈ బాధ్యత నిర్వహించటం సాధ్యపడే విషయం కాదు – ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తిచేసేందుకు ఆదర్శ భావములుగలవారు, ఉదారుల సహాయ–సహకారాలు, దాతలనుండి కొంతనిధులు సేకరించేందుకు కూడా మండలి పూనుకున్నది. సంఘసేవాపరులైన వారంతా ఈ ప్రణాళికకు తమ సంపూర్ణ సహకారం అందచేయటం ఎంతైనా అవసరం.

నాల్గుదశాబ్దాల చరిత్ర కలిగిన ఈ మహిళా సేవామండలి నిర్వహించే అనేక కార్యక్రమాలు, కుట్టువని, విద్యా బోధనలాంటి వాటివల్ల ఎందరో మధ్య తరగతి మహిళలు తమ కుటుంబాలకు ఆర్థికంగా తోడుపడుతున్నారంటే అతిశయోక్తికాదు.

ఈ ఆధునిక కాలంలో వాగరికత పేరుతో పశ్చిమదేశాల పోకడలతోగాక నేటి సాధారణ కుటుంబ స్త్రీల అవసరాలకు సంబంధించినంతవరకే సేవలు చేస్తున్న ఈ మహిళా సేవామండలి మచిలీపట్నంలో జిల్లాకాంగ్రెసు భవనం పక్కభవనంలోనే వుంది–స్వంతభవనం, కుట్టుమిషన్లు, గ్రంథాలయం, విండోరు గేమ్సు, గృహోపకర వస్తువులు, ఉత్పత్తి–అమ్మకం లాంటివి నిర్వహించటంతో అందరి ప్రశంస లందుకున్నదీమండలి.

–పిడుగు లీలాఉమామహేశ్వరి



బందరు మహిళాసేవామండలి ఆధ్వర్యంలో నిర్వహించే అనాథ శరణాలయ భవనం, నిర్మాణపు పనికి సూచనలిస్తున్న మండలి అధ్యక్షురాలు శ్రీమతి దుర్గ్ల వెంకటరమణమ్మగారిని కూడా చిత్రంలో చూడవచ్చు.

మనవూరి మ్యాట్నీలు

చైత్ర మాసం చైత్ర మాసం
చలన చిత్రాలకు మధుర మాసం!
మండిపోవు ఎండలోన మ్యాట్నీలు
ముతకబట్టలు కట్టినేమ ముచ్చెమటలు
ముప్పావలా టిక్కెట్టు మూడు
రూపాయలు •

వెనకనుంచి తోపుడులు
మోగుతాయి వీపులు
పక్కనుంచి రాపుడులు
పగులుతాయి డొక్కలు
కొత్త సినిమా క్యూలో
నెత్తిమీద నడకలు
బ్లాకులోన టిక్కెట్లు
గొప్పవారిపోటీలు
సీట్లు లేని టిక్కెట్లకు
నేలమీద స్థానాలు
ఫేన్లు లేని హాలులోన
పెద్దవారి పేచీలు
చిన్న పిల్లల అల్లర్లు
కుర్రకార్ల ఈలలు
కరెంటు కొరతచేత
ఆట ఆయిదుసార్లు కట్టు
ఉడికిపోవు ఉక్కలోన
మనవూరి మ్యాట్నీలు

— పి. జయకృష్ణ

ఆంధ్రచిత్ర వారపత్రిక

8–5–81 సంచిక

ముఖచిత్రం : అరుణ, రాంజీ

● కథలు : దగాపడ్డ.....
గతి
భజన
గారడీ (పెద్ద కథ)

● సీరియల్స్ : రాగ బంధితులు
ఇంద్ర సింహాసనం

లోకంపోకడ, ధర్మపథం, బొమ్మల మహాభారతం, అమెరికన్ రోదసీ విమానం, వేడి(వేసవి) కార్టూన్లు, మొదలైనవీ కలవీ

త్వరలో ప్రారంభం కొత్త సీరియల్ : రాగజ్వాల

ఈ వారం నుంచి ఆంధ్ర సచిత్ర వారపత్రిక
విడి ప్రతి వెల : 125 పైసలు
కొత్త చందా రేట్లు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
	రూ.పై.	రూ.పై.
3 నెలలకు	16 25	16-90
6 నెలలకు	32-50	33-80
1 సంవత్సరం	65-00	67 60



సంప్రదాయ కవితామూర్తి

శ్రీ తుమ్మల సీతారామమూర్తి

'అభినవపిక్కన'గా, 'తెనుగులెంక'గా, 'గాంధీజీ ఆస్థానకవిగా' ప్రశంసలందుకున్న తుమ్మల సీతారామమూర్తి గారు సంప్రదాయ కవితాధురీణులు. పదవఏటనే కవితలల్లిన తుమ్మల వారు గుంటూరు జిల్లాలోని కావూరు గ్రామంలో జన్మించారు. జాస్తి సుబ్బయ్య, తాడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రి, దువ్వూరి వెంకటరమణ శాస్త్రి గార్లు సీతారామమూర్తి చౌదరిగార్కి గురువులు.

కావ్య ప్రయోజనములలో ఉపదేశానికే ఈయన ప్రాధాన్యం ఇస్తారు. ఆంధ్రులల్లో కార్యోన్ముఖాన్ని కలిగించడానికి రాష్ట్రజాగరం చేసారు. ఆర్ష సంప్రదాయం పరకారం జాతి మేలుగాలని చెప్పటానికి 'ఆత్మార్పణ' గావించారు. "యుగయుగమ్ముల భారతీర్మిత్రవ: పుంజ మెపరేగిజగములకిడినపంట" యైన గాంధీజీకి 'అమరజ్యోతి'ని అంకితం చేసారు. వ్యవసాయ ప్రధానమైన భారతదేశానికి 'రైతు వెన్నెముక' అని చెప్పుటమేకాని అతని బాగోగుల్ని పట్టించుకొనేవారు అరుదు. రైతుల కడగండ్లు కళ్ళకుకట్టేలా 'పెద్దకాపు', 'కరకుడు' మొదలైనవి రచించారు. "తెలియవలెగాని తెలుగుకాంతల చరిత్ర కోహినూర్లకు నూర్లకే కొదువ లేదు" అని రుద్రమదేవి, నాగమ్మ, చానమ్మ, మొదలైన తెలుగుకలువ కంటుల మహామాన్విత చరిత్రల్ని మరోసారి జ్ఞప్తికితెచ్చుకో మంటున్నారు. "సంక్రాంతి" అనే ఖండికలో తెలుగు ప్రజల సంబరాలు, సంప్రదాయాలూ, ఆనందోత్సాహాలూ రమణీయంగా చిత్రీకరించారు. ఒకనాడు మహావైభవంతో, అరివీరభయంకరమైన శౌర్యంతో వెలిగిన హంపి, పదనాడుల గురించి కమ్మని సీసపద్యాలలో వర్ణించి మనలోని నెత్తుటిని వేడిచేస్తారు. అంతేకాదు–

"భారతాంబకు పండినపంట వీపు
అన్నలకుమధ్య దేబోకుమెన్నడేని"

